(1) march-8

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పెద్ద చింతకుంట గ్రామం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సాపూర్. నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా తేదీ 6-3-21 న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ గారు, మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనసూర్య ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగింది. ఆ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను, మరియు ఎన్ఎస్ఎస్ ప్రశంసా పత్రం లను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దామోదర్ గారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి ఇవ్వటం జరిగింది. ఆ విధంగానే కళాశాలలోని మహిళా అధ్యాపక బృందాన్ని మరియు బోధనేతర మహిళా సిబ్బందిని సత్కరించడం జరిగింది. కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, పురుషుల కంటే ఏ మాత్రం తక్కువ కాదని, శాస్త్ర సాంకేతిక రంగాలలో ముందుండాలని ప్రతి మగవాడు వెనుక ఒక స్త్రీ ఉంటుందని, సృష్టికి మూలం స్త్రీ అని ప్రిన్సిపాల్ గారు తన ప్రసంగంలో ఉద్ఘాటించారు. ఆ విధంగానే మహిళా అధ్యాపకులను, బోధనేతర మహిళా సిబ్బందిని వారు సత్కరించారు.

జాతీయ సేవా పథకం పర్యవేక్షకులు అనసూయ గారు మాట్లాడుతూ పెద్ద చింతకుంట ప్రాంత నలుమూలల లో ఉండే గ్రామీణ విద్యార్థులు 70 శాతం మంది అధికంగా కళాశాలలో జాయిన్ అవుతున్నా రని అభినందిస్తూ వీరిలో నే కొంత మంది విద్యార్థులు మధ్యలో ఆగిపోకుండా వారిని ప్రోత్సహించి కళాశాలకు హాజరయితే ఎంతో బాగుంటుందని వారు అభిప్రాయపడ్డారు . ఆ విధంగానే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా అనేకమైన కార్యక్రమాలలో పాల్గొనాలని వారు వివరించడం జరిగింది . అదే విధంగా మిగతా అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే నిక్షిప్తమై ఉందని వారు అభిప్రాయపడ్డారు. . ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు రాఘవేంద్ర రావు గారు మరియు ఇతర అధ్యాపక, బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు. వ్యాసరచన పోటీ

1 ప్రథమ బహుమతి : k సుప్రియ బి ఎ సెకండ్ ఇయర్

2 ద్వితీయ బహుమతి : k మనీషా బి జెడ్ సి ఫస్టియర్

3 తృతీయ బహుమతి : G ఆమని బిఏ ఫస్ట్ ఇయర్.

వక్తృత్వ పోటీలో విజేతలు.

1 K సుప్రియ బిఏ సెకండ్ ఇయర్ ప్రథమ బహుమతి

2 K శైలజ బీకాం కంప్యూటర్స్ సెకండ్ ఇయర్ ద్వితీయ బహుమతి

3 u అశ్విని బి జెడ్ సి ఫస్టియర్ తృతీయ బహుమతి.








PRINCIPAL
Govt. Degree College
Narasapur, Medak-502 31



పెద్దచింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

# డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

నర్సాపూర్ రూరల్, మార్చి 6: మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, క్విజ్, ఉపన్యాసం పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.దామోదర్ మాట్లాడుతూ విద్యార్థినులు సమాజంలో సులభంగా రాయడానికి, మాట్లాడడానికి ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు అనసూయ, రాఘవేంద్ర పాల్గొన్నారు.